RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

సంపుటి - 1 సంచిక - 155 బుధవారం 28 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## భారత క్రికెటర్ కంటే వైసీపీ నాయకుడే ముఖ్యమా?



4లో.


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103


# ప్రజలకు మాట ఇస్తే వెనకడుగు వేయం

- మేమిచ్చిన గ్యారెంటీలను నమ్మే ప్రజలు మాకు అధికారం ఇచ్చారు రేవంత్ రెడ్డి
- సచివాలయంలో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- పేదల ఇళ్లలో వెలుగులు నింపాలని ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడి
- ఇచ్చిన గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి
- అర్హత ఉంటే దరఖాస్తుకు అవకాశం ఉంటుందన్న రేవంత్ రెడ్డి

2 లో



## వాస్తవాలు చెప్పేందుకే 'చలో మేడిగడ్డ'

- జలయజ్ఞం కాదది కాంగ్రెస్ ధనయజ్ఞం: కేటీఆర్
- ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లివ్వకుండా కన్నీళ్లు పెట్టించిందని ఫైర్
- నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడామని వివరణ
- మేడిగడ్డపై రేవంత్ సర్కారు దుష్ప్రచారం చేస్తోందని విమర్శ



**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):** ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి నీళ్లు ఇవ్వకుండా రైతులను కన్నీళ్లు పెట్టించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. వందల కిలోమీటర్ల మేర గోదావరి నది ప్రవహిస్తున్నా సరే తెలంగాణ ప్రాంతం గతంలో ఎడారిగా ఉండేదన్నారు. గతంలో జలయజ్ఞం పేరుతో కాంగ్రెస్ సర్కారు చేపట్టిన కార్యక్రమంపై విమర్శలు గుప్పించారు. మిగతాది 2లో...

## లోక్ పాల్ చైర్మన్ గా జస్టిస్ అజయ్ మాణిక్ రావు

ఆరుగురు సభ్యులను కూడా నియమించిన రాష్ట్రపతి సంబంధిత ఉత్తర్వుల జారీ



**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):** అవినీతిని నిరోధించే క్రమంలో దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతో ఏర్పాటైన సంస్థ... లోక్ పాల్. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా లోక్ పాల్ కు నూతన చైర్మన్, ఇతర సభ్యులను నియమించారు. లోక్ పాల్ చైర్మన్ గా సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ మాణిక్ రావును నియమించారు. ఆరుగురు సభ్యులను కూడా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో జ్యుడిషియల్ సభ్యులుగా జస్టిస్ లింగప్ప నారాయణస్వామి, జస్టిస్ సంజయ్ యాదవ్, జస్టిస్ రుతురాజ్ వ్యవహరిస్తారు. ఇతర సభ్యులుగా సుశీల్ చంద్ర, పంకజ్ కుమార్, అజయ్ టిర్కీలను నియమించారు.

## అంతరిక్షంలోకి నలుగురు

- గగన్ యాన్ ప్రాజెక్టు: అంతరిక్షంలోకి వెళ్లే భారత వ్యోమగాముల పేర్లు ప్రకటించిన ప్రధాని మోదీ
- మంగళ్యాన్, చంద్రయాన్-3తో మరింత పెరిగిన భారత్ ఖ్యాతి
- 2025లో గగన్ యాన్ చేపడుతున్న ఇస్రో తొలిసారి మానవ సహిత యాత్రకు సిద్ధం
- ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన గ్రూప్ కెప్టెన్లను వ్యోమగాములుగా పరిచయం చేసిన మోదీ



**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):** ఇప్పటికే మంగళ్యాన్, చంద్రయాన్-3 విజయాలతో అంతరిక్ష పరిశోధనల రంగంలో భారత్ ఖ్యాతి ఇనుమడించింది. ఈ క్రమంలో రెట్టించిన ఉత్సాహంతో ఉన్న భారత్ గగన్ యాన్ కు సిద్ధమైంది. భారత్ కు ఇదే తొలి మానవ సహిత రోదసి యాత్ర. ఇంతటి ప్రతిష్ఠాత్మక గగన్ యాన్ ప్రాజెక్టులో భాగంగా అంతరిక్షంలోకి వెళ్లే భారత వ్యోమగాముల పేర్లను ప్రధాని నరేంద్ర మోదీ నేడు ప్రకటించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) కు చెందిన గ్రూప్ కెప్టెన్లు అజిత్ కృష్ణన్, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, వింగ్ కమాండర్ సుభాన్షు శుక్లా గగన్ యాన్ స్పేస్ క్రాఫ్ట్ ద్వారా రోదసిలోకి వెళ్లనున్నారని మోదీ తెలిపారు. ఇవి నాలుగు పేర్లు కాదు... 140 కోట్ల మంది భారత ప్రజల ఆకాంక్షలను అంతరిక్షంలోకి తీసుకెళ్లే శక్తులు అని అభివర్ణించారు. కేరళలోని తిరువనంతపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ నలుగురు వ్యోమగాములను పరిచయం చేశారు.

మిగతా 2లో.

## బిడ్డా! నువ్వు వస్తావా? నీ అయ్య వస్తాడా? చూసుకుందాం

: కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్



2లో.

## రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ హవా... 10 స్థానాలు కైవసం

- యూపీలో అత్యధికంగా 8 స్థానాల్లో బీజేపీ విజయం
- కర్ణాటకలో కాంగ్రెస్ 3, బీజేపీ 1 స్థానంలో విజయం
- హిమాచల్ ప్రదేశ్ లో అదృష్టం కొద్దీ గెలిచిన బీజేపీ

ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త): దేశంలో 15 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగ్గా, బీజేపీ అత్యధికంగా 10 స్థానాలు కైవసం చేసుకుంది. ఉత్తరప్రదేశ్ లో 10, కర్ణాటకలో 4, హిమాచల్ ప్రదేశ్ లో ఒక స్థానానికి నేడు ఎన్నికలు జరిగాయి. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ తన ఆధిపత్యం చాటుకుంటూ 8 రాజ్యసభ స్థానాలు కైవసం చేసుకుంది. మిగతా రెండు స్థానాలు విపక్ష సమాజ్ వాదీ పార్టీ గెలుచుకుంది. దీనిపై ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య స్పందిస్తూ... రాజ్యసభ ఎన్నికలతో బీజేపీ విజయ యాత్ర మొదలైందని, అది లోక్ సభ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని అన్నారు. ఇక, కర్ణాటకలో 4 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగ్గా... అధికార కాంగ్రెస్ పార్టీ 3 స్థానాలు చేజిక్కించుకుంది. బీజేపీకి ఒక స్థానం లభించింది. సొంత ఎమ్మెల్యే ఎస్.టి. సోమశేఖర్ క్రాస్ ఓటింగ్ కు పాల్పడడం బీజేపీ అవకాశాలను దెబ్బతీసింది.



హిమాచల్ ప్రదేశ్ లో ఎన్నికలు జరిగిన ఒకే ఒక రాజ్యసభ స్థానాన్ని అదృష్టం కొద్దీ బీజేపీ చేజిక్కించుకుంది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులిద్దరికీ సమానంగా 34 ఓట్ల చొప్పున లభించాయి. దాంతో 'టాస్' విధానాన్ని ఆశ్రయించగా, బీజేపీ అభ్యర్థి హర్ష్ మహాజన్ విజేతగా నిలిచినట్టు ప్రకటించారు.

## పాతబస్తీ అభివృద్ధికి మజ్లిస్ ఆటంకం

విజయ సంకల్ప యాత్రలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):** కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ సర్కారు కొలువుదీరడం ఖాయమని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లోని కార్వాన్, నాంపల్లి, గోషామహల్ నియోజకవర్గాల్లో మంగళవారం భాజపా విజయసంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."గ్రామాల్లో ప్రజలు భాజపాను ఆదరిస్తున్నారని, మోదీ మూడోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు దేశం బలహీనంగా ఉండాలని కోరుకుంటున్నాయని, అందుకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. దేశంలో అవినీతిరహిత పాలన, శాంతిభద్రతలు, పెట్టుబడులు కావాలంటే మోదీని ఆశీర్వదించాలన్నారు. కేసీఆర్ 10 ఏళ్ల అధికారంలో ఉండి తన కుటుంబానికే న్యాయం చేసుకున్నారని, కాంగ్రెస్ రాహుల్, సోనియాలకు సేవ చేసేందుకు సరిపోతుందని విమర్శించారు. రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. పాతబస్తీలో మెట్రోరైల్ వస్తే అక్కడ మౌలిక వసతులు ఏర్పడి, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. అభివృద్ధి జరిగితే తమ ఆటలు సాగవని మజ్లిస్ మెట్రో రైల్ ప్రాజెక్టును అడ్డుకుంటోందని విమర్శించారు. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ రూ.వేల కోట్లు వెనకేసుకుంటే... ముస్లింలు మాత్రం పేదరికాన్ని అనుభవిస్తున్నారని ఆరోపించారు. యాత్రలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, కార్వాన్ ఇన్‌ఛార్జి అమర్‌సింగ్, జీహెచ్ఎంసీ భాజపా పక్షనేత గొంటి శంకర్‌యాదవ్, కార్పొరేటర్లు లాల్‌సింగ్, రాకేశ్ జైస్వాల్, శశికళ, సురేఖ, భాజపా గోల్కొండ జిల్లా అధ్యక్షుడు పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.రఘునందన్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు చెప్పేందుకే 'చలో మేడిగడ్డ'

(మొదటి పేజీ తరువాయి)

'జలయజ్ఞం కాదది ధనయజ్ఞం' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రాంతం గర్జించిందని నాటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఈమేరకు మంగళవారం పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రస్తుతం రేవంత్ సర్కారు కూడా అదే తీరులో సాగుతోందని, మేడిగడ్డపై దుష్ప్రచారం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజ్ లో మొత్తం 84 పిల్లర్లు ఉండగా కేవలం 3 పిల్లర్లు మాత్రమే కుంగిపోయాయని కేటీఆర్ చెప్పారు. అయితే, కాంగ్రెస్ నేతలు మాత్రం మొత్తం బ్యారేజ్ కొట్టుకుపోయినట్లు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రజలకు వాస్తవాలు చూపించేందుకు బీఆర్ఎస్ తరఫున ప్రయత్నిస్తామని వివరించారు. మార్చి 1 నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రతినిధులతో మేడిగడ్డతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శిస్తామని, కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు చూపెడతామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు

## తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికే రూ.500కు గ్యాస్ సిలిండర్

### : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):** తెల్లకార్డు ఉన్నవారికే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సచివాలయంలో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. సగటున ఎవరు ఎన్ని వాడారో చూసుకొని దాని ప్రకారం సిలిండర్లు అందిస్తామన్నారు. దాదాపు 40 లక్షల కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతాయన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి గ్యాస్ సిలిండర్ ఇస్తామని, లబ్ధిదారుల జాబితాలో లేని పేర్లను చేర్చుతామని హామీ ఇచ్చారు.కొన్నేళ్లుగా దేశంలో గ్యాస్ సిలిండర్ ధర బాగా పెరిగిందన్నారు. మహిళలకు ఊరట కల్పించాలనే ఉద్దేశ్యంతో రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఊరటనిస్తుందన్నారు. ఈ పథకంలో లోపాలు గుర్తించి మార్పులు చేసుకుంటూ ముందుకెళ్తామన్నారు. పేదలకు ఎక్కువ ఉపయోగం కలిగేలా అభయ హస్తం గ్యారంటీలు ప్రకటించినట్లు పునరుద్ఘాటించారు.

# ప్రజలకు మాట ఇస్తే వెనకడుగు వేయం

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత 200 యూనిట్ల విద్యుత్, ఐదు వందల గ్యాస్ సిలిండర్ పథకాలను నేడు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీలు అమలు చేస్తున్నామన్నారు. ప్రజలకు కాంగ్రెస్ మాట ఇస్తే వెనకడుగు వేయదని, ఎన్నికల కోడ్ కారణంగా చేవెళ్ల సభలో ప్రారంభించాల్సిన పథకాలను, సచివాలయంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు.అలాగే ప్రజా పాలనలో ఆరు పథకాలకు అప్లై చేసుకోని వారికి మరోసారి అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.




డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లు ప్రకటించిందని, విప్లవాత్మక ఆలోచనలతో కూడిన నిర్ణయాలు కాంగ్రెస్ తీసుకుందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తోందా అని రాష్ట్రం వైపు దేశం చూస్తుందన్నారు.. ధనిక రాష్టాన్ని అప్పుల పాలు చేసింది బీఆర్ఎస్ అని ఆయన విమర్శలు గుప్పించారు. బ్యాంకుల నుంచి అప్పు తెచ్చి జీతాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు భట్టి. గ్యారెంటీలు అమలు చేయడం కోసం కసరత్తు చేస్తున్నామని, దుబారా తగ్గించుకున్నామన్నారు.

అక్కడ ఇక్కడ నిధులు జమ చేస్తుకుంటూన్నామని, సామాన్యులు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్త పడుతున్నామన్నారు భట్టి విక్రమార్క. ఇది చారిత్రాత్మకమైన రోజు అని, ఆరు గ్యారెంటీల అమలు దేశానికి దశ దిశ నిర్దేశం చేస్తాయన్నారు. అసాధ్యాన్ని సాధ్యం చేయడమే నేటి ఇందిరమ్మ రాజ్యమని, ఎన్ని ఇబ్బందులు ఉన్న తూచా తప్పకుండా గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వాడుతున్నరో అందరికీ మార్చి నెలలో జీరో బిల్ ఇస్తామని, అర్హత కలిగిన వారికి ఎలాంటి ఆంక్షలు విధించడం లేదన్నారు భట్టి విక్రమార్క. గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించామన్నారు. కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు ఎవరూ మర్చిపోలేని రోజు అని ఆయన వ్యాఖ్యానించారు. తెల్లకార్డు ఉన్న వారికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గత మూడేళ్ళుగా యావరేజ్ గా ఎన్ని సిలిండర్లు వాడారో అన్ని సిలిండర్లు ఇస్తామని ఆయన వెల్లడించారు. సుమారు 40 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని, భవిష్యత్ లో తెల్ల కార్డు ఉండి ఎల్పీజీ కనెక్షన్ ఉన్న మిగతా వారికి కూడా ఇస్తామని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల జాబితాలోకి ఇప్పుడు లేని వారిని తర్వాత చేర్చుతామని ఆయన తెలిపారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చామని, ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేశామన్నారు. మరో రెండు గ్యారెంటీలు ఇప్పుడు అమలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో నూటికి నూరు శాతం మిగతా హామీలు అమలు చేస్తామన్నారు కొండా సురేఖ. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారన్న సీఎం, ఆమె స్ఫూర్తితో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. ఆరు గ్యారంటీలను కూడా కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే 2 హామీలు అమలు చేశామని గుర్తు చేశారు. ఈ పథకంలో లోపాలు గుర్తించి మార్పులు చేసుకుంటూ ముందుకెళ్తామని వెల్లడించారు. పేదలకు ఎక్కువ ఉపయోగం కలిగేలా అభయ హస్తం గ్యారంటీలు ప్రకటించినట్లు పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, స్పీకర్ ప్రసాద్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్షంలోకి నలుగురు

(మొదటి పేజీ తరువాయి)

40 ఏళ్ల కిందట రాకేశ్ శర్మ రూపంలో తొలి భారతీయుడు అంతరిక్షంలోకి వెళ్లగా... మళ్లీ ఇన్నాళ్లకు భారతీయులు అంతరిక్షంలోకి వెళుతున్నారని... అయితే ఈసారి కౌంట్ డౌన్ మనదే, రాకెట్ మనదే అని స్పష్టం చేశారు.

రాకేశ్ శర్మ 1984 ఏప్రిల్ 3న రష్యా వ్యోమనౌక సోయుజ్ టి-11 ద్వారా మరో ఇద్దరు రష్యన్లతో




కలిసి అంతరిక్షంలోకి వెళ్లాడు. ఇప్పుడు, మరోసారి భారతీయులు అంతరిక్షంలోకి వెళుతుండగా, ఆ నలుగురు వ్యోమగాములకు కూడా రష్యా అంతరిక్ష పరిశోధన సంస్థ రాస్ కాస్మోస్ శిక్షణ ఇచ్చింది.

ఈ నేపథ్యంలో, గగన్ యాన్ భారత అంతరిక్ష రంగాన్ని సరికొత్త ఎత్తులకు చేర్చనుందని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. కాగా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపడుతున్న గగన్ యాన్ వచ్చే ఏడాది జరగనుంది.

## ఆరేళ్లు నిండితేనే ఒకటో తరగతిలో అడ్మిషన్


### : కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు

**నిబంధనలు రూపొందించాలంటూ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు లేఖలు**

**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):** చిన్నారులకు ఆరేళ్లు నిండితేనే ఒకటో తరగతిలో అడ్మిషన్లు వచ్చేలా కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిబంధనలు రూపొందించాలంటూ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలను జారీ చేస్తూ లేఖలు రాసింది. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 కింద ఒకటో తరగతిలో చేరే పిల్లలకు ఆరేళ్ల వయసు తప్పనిసరి అని పేర్కొంది. నూతన విద్యా విధానం, విద్యా హక్కు చట్టంలో ఉన్న ప్రొవిజన్స్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర విద్యాశాఖ తెలిపింది.

# బిడ్డా! నువ్వు వస్తావా? నీ అయ్య వస్తాడా?

## చూసుకుందాం: కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్



**నేనే సీఎం.. నేనే పీసీసీ చీఫ్... నువ్వు మొగోడివైతే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటైనా గెలవాలంటూ సవాల్**

**జైల్లో మగ్గినప్పటికీ ఎవరికీ లొంగకుండా నిన్ను... నీ అయ్యను... నీ బావను... బొందపెట్టి సీఎం కుర్చీలో కూర్చున్నానని వ్యాఖ్య**

**ఈ కుర్చీ తనకు ఉందంటే అది కార్యకర్తల త్యాగం... పోరాట ఫలితమేనన్న సీఎం రేవంత్ రెడ్డి**

**బీఆర్ఎస్ చేసిన తప్పులను తమ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పెట్టారన్న ముఖ్యమంత్రి**

**కృష్ణా నగర్‌లో ఏదైనా బ్రోకర్ దందా పెట్టుకుంటే వ్యాపారం బాగానే నడుస్తుందంటూ చురక**

**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):** 'రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు గెలిచి చూపించు బిడ్డా... నువ్వు వస్తావా? నీ అయ్య వస్తాడా? చూసుకుంటాం బిడ్డా' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిడ్డా, సన్నాసి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చేవెళ్లలో జన జాతర పేరుతో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలపై ఘాటైన విమర్శలు చేశారు.

నేను ఆ సన్నాసులకు ఓ విషయం చెప్పదలుచుకున్నాను.... మూడు నెలల తర్వాత లేదా ఆరు నెలల తర్వాత ఈ ప్రభుత్వం ఉండదని గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా చెబితే మా కార్యకర్తలు వారిని పట్టుకొని వేపచెట్టుకు కట్టేసి లాగుల్లో తొండలు విడిచి కొడతారని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి పేరు చెబితే మూడు సీట్లు కూడా రాకపోతుండెనని కేటీఆర్ సొల్లు వాగుడు వాగుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ఆయనకు ఓ సవాల్ విసురుతున్నానని... ఇప్పుడు నేనే సీఎంను, నేనే పీసీసీ చీఫ్‌ను... రానున్న లోక్ సభ ఎన్నికల్లో మీకు చేతనైతే... మీకు దమ్ముంటే... నువ్వు మొగోడివైతే... తెలంగాణలో... బిడ్డా ఒక్క సీటు గెలిచి చూపించు అని సవాల్ చేశారు.

నువ్వు వస్తావా... నీ అయ్య వస్తాడా... మా కార్యకర్తలు చూసుకుంటారు బిడ్డా అని హెచ్చరించారు. "అల్లాటప్పాగాడు అని నువ్వు అనుకుంటున్నావేమో... మేం అయ్య పేరు చెప్పుకోలేదు... కిందిస్థాయి నుంచి... కార్యకర్తగా కష్టపడి... లాఠీదెబ్బలు తిని... నీ అక్రమ కేసులు ఎదుర్కొని... చర్లపల్లి, చంచల్‌గూడ జైల్లో మగ్గినప్పటికీ... భయపడకుండా, లొంగిపోకుండా నిటారుగా నిలబడి నిన్ను... నీ అయ్యను... నీ బావను... బొందపెట్టి ఈరోజు ఆ కుర్చీలో కూర్చున్నా" అన్నారు. ఈ కుర్చీ తనకు ఇనామ్ కింద వచ్చింది కాదని... అయ్య పేరు చెబితే వచ్చింది కాదన్నారు. నల్లమల అడవి నుంచి తొక్కుకుంటూ వచ్చి... నీలాంటి వాడి నెత్తిమీద కాలుపెట్టి తొక్కి... మా కార్యకర్తలు తనను ఆ కుర్చీ మీద కూర్చోబెట్టారన్నారు.

ఈ రోజు ఆ కుర్చీ తనకు ఉందంటే అది కార్యకర్తల త్యాగం... పోరాట ఫలితమే అన్నారు. ఈ కార్యకర్తలు తనను భుజాల మీద మోసినంత కాలం నువ్వు కాదు... నువ్వు పుట్టించిన నీ అయ్య కూడా కాదు... వాళ్ల దేవుడు వచ్చినా ఆ కుర్చీని మీరు తాకలేరని వ్యాఖ్యానించారు.

సోషల్ మీడియా ఉంటే మేం గెలిచేవాళ్లమని కేటీఆర్ అంటున్నారని... కానీ ఉన్న టీవీలు అన్నీ ఆ సన్నాసి సుట్టపోల్లవే అని ఘాటుగా విమర్శించారు. మాకు ఏమైనా టీవీ ఉందా? పేపర్ ఉందా? సాయంత్రం సేద తీరేందుకు జుబ్లీహిల్స్‌లో సినిమా వాళ్ల గెస్ట్ హౌస్ ఉందా? అని కేటీఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. మా కార్యకర్తల కష్టఫలంతో... వారు నిలబడి కొట్లాడితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులను తమ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పెట్టారని వెల్లడించారు. మాకు ఆ ట్యూబ్ అక్కరలేదు... ఈ ట్యూబ్ అక్కరలేదు... ఏ ట్యూబ్ అక్కరలేదు... బిడ్డా నీ ట్యూబ్ లైట్ పగులగొట్టే బాధ్యతను మేం తీసుకుంటామని హెచ్చరించారు.

ఆయన ఏదో యూట్యూబ్ ఛానల్ పెట్టుకుంటామని చెబుతున్నాడని... అలాగే కృష్ణా నగర్‌లో ఏదైనా బ్రోకర్ దందా పెట్టుకుంటే నీ వ్యాపారం బాగానే నడుస్తుందని చురక అంటించారు. ఇప్పటికీ వారికి సిగ్గురాలేదని... ఆ కుటుంబం దోచుకుంటేనే తెలంగాణ ప్రజలు చెప్పు తీసుకొని కొట్టారనే విషయం ఆయనకు అర్థం కాలేదన్నారు. అడవి పందులు చెరుకు తోట మీద పడినట్లుగా పదేళ్లు తెలంగాణను దోచుకున్నారని ఆరోపించారు. అందుకే అడవి పందులకు కరెంట్ తీగలు పెట్టి పంటను కాపాడుకున్నట్లు తెలంగాణ ప్రజలు కరెంట్ వైర్లు పెట్టి బీఆర్ఎస్‌ను బలిచ్చి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చుకున్నారన్నారు.

# గృహ జ్యోతి పథకానికి మార్గదర్శకాలు విడుదల




**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):**
నిరుపేదల గృహాలపై ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహ జ్యోతి పథకాన్ని' మంగళవారం ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వార అర్హత కలిగిన కుటుంబాలు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పొందవచ్చు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ పథకం ప్రయోజనాలను పొందాలనుకునేవారు తప్పనిసరిగా ప్రజాపాలన పోర్టల్ లేదా ఆమోదించబడిన ఛానెల్‌ల ద్వారా తమ దరఖాస్తులను ప్రాసెస్ చేసినట్లు నిర్ధారించుకోవాలి. ముఖ్యంగా, దరఖాస్తుదారులు వారి గృహ సేవా కనెక్షన్ నంబర్‌తో పాటు వారి ఆధార్ కార్డ్‌తో ,ఆహార భద్రతా కార్డ్ (తెల్ల రేషన్ కార్డ్) వివరాలను తప్పనిసరిగా అందించాలి.విద్యుత్ ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రయోజనం లభిస్తుంది. 200 యూనిట్ల వరకు వినియోగించే అర్హత కలిగిన కుటుంబాలకు నెలవారీ బిల్లింగ్ జీరో ఛార్జీని ప్రతిబింబిస్తుంది, విద్యుత్ ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుంది. ప్రజాపాలనలో ఇప్పటికే నమోదు చేసుకున్న కుటుంబాల వారు ఈ పథకానికి అర్హత పొందుతారు. ఇంకా దరఖాస్తు చేయని వారు ఎంపిడివో కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలు లేదా జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని మార్గదర్శకాల్లో పేర్కొంది.

# అనారోగ్యంతో సమ్మక్క పూజారి దశరథం మృతి

**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):**
ములుగు జిల్లా, తాడ్వాయి మండలం, మేడారం సమ్మక్క సారలమ్మ దేవత ప్రధాన పూజారుల్లో ఒకరైన సిద్ధబోయిన దశరథం (38) మంగళవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. దశరథం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో మేడారం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు చేసి చికిత్స చేస్తుండగానే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య విజయ, కుమారుడు అశ్విత్, కూతురు సాత్విక ఉన్నారు.
10 నెలల క్రితం మృతుడి అన్న సిద్ధబోయిన లక్ష్మణ్‌రావు అనారోగ్యంతో మృతి చెందాడు. కొద్ది నెలల్లోనే ఒకే ఇంట్లో ప్రధాన పూజారులు ఇద్దరూ మృతి చెందడంతో మేడారంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా, మేడారంలో సమ్మక్క పూజారి సిద్ధబోయిన దశరథం మృతి వార్త తెలిసి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. దశరథం చిన్న వయస్సులోనే అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, ఆయన కుటుంబ సభ్యులకు వన దేవతలు సమ్మక్క సారలమ్మ దీవెనలు ఎప్పటికీ ఉంటాయని విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు.

# బండి సంజయ్ యాత్రపై రాళ్లదాడి

**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):**
హుస్నాబాద్: సిద్దిపేట జిల్లాలో బీజేపీ జాతీయ కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేపట్టిన ప్రజాహిత యాత్ర ఉద్రిక్తతకు దారి తీసింది. బండి సంజయ్, మంత్రి పొన్నం మధ్య మాటల యుద్ధమే ఇందుకు కారణమని అంటున్నారు. మంగళవారం ప్రజాహిత యాత్ర హుస్నాబాద్ మండలం రాములపల్లిలో కొనసాగుతుండగా కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు.
బండి దిష్టి'మ్మను దహనం చేసేందుకు కొందరు కార్యకర్తలు యాత్రలోకి చొచ్చుకునిరాగా.. బీజేపీ నాయకులు వారిని అడ్డుకున్నారు. ఓ కార్యకర్తను బీజేపీ నాయకులు చి తకబాదారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, పో లీసులు ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు.



పొన్నం సిద్ధమా: యాత్ర హుస్నాబాద్‌కు చేరుకు న్న సందర్భంగా బండి మాట్లాడుతూ.. కరీంనగర్‌లో తాను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని, కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే రాజకీయ సన్యాసానికి పొన్నం సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యమని పొన్నం అన్న మాట నిజం కాదా అని అన్నారు. రాముడు అయోధ్యలోనే పుట్టాడని, అక్కడే రామమందిరం ఉన్నట్లు కచ్చితంగా చెబుతామన్నారు. పొన్నంకు రాముడంటే కోపమంటూ.. అయోధ్యలో బాబ్రీ మసీదు నిర్మించే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. సంచలనం కోసమే పొన్నం యాత్రను అడ్డుకోవాలనుకుంటున్నారని ఆరోపించారు.
పొన్నం తన తల్లిని అడ్డుపెట్టుకొని..
మంత్రి పొన్నం ప్రభాకర్ తన తల్లిని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాలనుకుంటున్నారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. స్వర్గంలో ఉన్న పొన్నం తండ్రి ఆత్మ ఎంతగా క్షోభిస్తుందో ఆలోచించుకోవాలన్నారు. పొన్నం తల్లి నిండు నూరేళ్లు బతకాలని కాంక్షించారు. 'అందరు తల్లులు నా తల్లితో సమానం. ఆయన తల్లిని నేను అవమానించలేదు. వాళ్ల తల్లిని అవమానించడమంటే నా తల్లిని నేను అవమానించినట్లే'అని బండి చెప్పారు.

# ప్రజావాణి విజ్ఞాపనల సత్వర పరిష్కారం

### జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ
### 'ప్రజావాణి'పై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):** : హైదరాబాద్‌లోని డాక్టర్ మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వొచ్చే విజ్ఞాపనలను త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఒక కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు.ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ, ఈ కార్యక్రమంలో వొచ్చే విజ్ఞాపనలపై సచివాలయంలో మంగళ వారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%ూ% హైదరాబాద్ ప్రజా భవన్‌లో ప్రతీ వారం రెండు రోజుల పాటు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వొచ్చే ప్రజానీకానికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఇప్పటి వరకు వొచ్చిన పిటీషన్లకు సంబంధించి పరిష్కారానికిగాను జిల్లా స్థాయిలో తగు నిర్ణయం తీసుకోవడం, అవసరమైతే



ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడానికి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీలో పోలీస్, పంచాయితీ, రెవెన్యూ తదితర శాఖల అధికారులను సభ్యులుగా నియమించాలని పేర్కొన్నారు. ఈ కమిటీ విధి విధానాలను వెంటనే రూపొందించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను మంత్రి ఆదేశించారు. ఇకనుండి, ప్రజావాణి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నా రెడ్డి ప్రత్యేక్షంగా పర్యవేక్షిస్తారని ముఖ్యమంత్రి పేర్కొన్నారని మంత్రి తెలియజేశారు. ఆరోగ్య పరమైన సమస్యల తో వొచ్చే వారికీ వెంటనే సంబంధిత హాస్పిటళ్లకు పంపించి సత్వర చికిత్సలు అందే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజావాణికి అందే ఫిర్యాదులలో పోలీస్ శాఖకు కూడా సంబంధం ఉన్నవి అధికసంఖ్యలో వొస్తున్నందున, ప్రజావాణికి ఒక సీనియర్ పోలీస్ అధికారిని నియమించాలని తెలియ జేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నా రెడ్డి మాట్లాడుతూ%ూ% ప్రజావాణిలో అందే ఫిర్యాదులను పరిష్కరించడంలో అత్యంత ప్రాధాన్యతనివ్వాలని అధికారులను కోరారు.ఈ ప్రజావాణికి ఉద్యోగ, ఉపాధి కల్పనకై అధిక సంఖ్యలో విజ్ఞాపనలు వొస్తున్నందున ప్రతీ జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వం చేపట్టనున్న రెండు లక్షల ఉద్యోగాల నియామకాలపై కూడా వారికి అవగాహన కల్పించాలని డా.చిన్నారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంపై, అందిన ఫిర్యాదులపై చేపట్టిన చర్యలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రజావాణి నోడల్ అధికారి దివ్య వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, కార్మిక, ఉపాధి కల్పనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు తదితర సీనియర్ అధికారులు హాజరయ్యారు.

# వైద్య రంగంలో పెట్టుబడులకు ఆసక్తి

### హెల్త్‌కేర్, టూరిజం, స్కిల్లింగ్‌లో అవకాశాలు ద స్కిల్ క్యాపిటల్‌గా హైదరాబాద్
### జిల్లా హాస్పిటళ్లను మల్టీ స్పెషాలిటీలుగా తీర్చిద్దేందుకు ప్రణాళికలు
### కాంగ్రెస్ చొరవతోనే హైదరాబాద్‌లో ఫార్మా కంపెనీలు
### బయో ఏషియా సదస్సులో వెస్టన్ ఆస్ట్రేలియా మంత్రి సాండర్సన్‌తో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):** పెట్టుబడులకు తెలంగాణ ఎంతో అనుకూలమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో కూడా పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. బయో ఆసియా 2024 సదస్సు సందర్భంగా పలు దేశాల ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హైదరాబాద్‌లోని హెచ్ఐసిసిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ భౌగోళిక స్థితిగతులు, ఇతర అంశాలపైన సీఎం వారికి వివరించారు. హైదరాబాద్‌లో భిన్నత్వంలో ఏకత్వం ఉందని, శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల్లో లీడర్‌గా ఉందని, మరిన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకత్వ చొరవ కారణంగానే హైదరాబాద్‌లో ఫార్మా విస్తరించిందన్నారు.హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తెలంగాణలోని ఏ ప్రాంతానికి వెళ్లడానికైనా గంటన్నర సమయం సరిపోతుందన్నారు. ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కూడా పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వొచ్చే మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్‌ను పూర్తి చేస్తామన్నారు. హెల్త్ కేర్ రంగంలో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నామని వెస్టన్ ఆస్ట్రేలియా మంత్రి సాండర్సన్ తెలిపారు. భారతదేశంలో తొలి కమర్షియల్ ఆఫీస్ హైదరాబాద్‌లోనే ప్రారంభిస్తున్నట్లు ఆమె సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. హైల్త్ కేర్, హైల్త్ టూరిజం, హైల్త్ స్కిల్లింగ్‌ల్లో పెట్టుబడులకు అవకాశాలున్నాయని వెస్టన్ ఆస్ట్రేలియా ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వరల్డ్



ఎకనమిక్ ఫోరమ్ ఎండీ జెర్మీజూర్గన్స్ కూడా సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంలోనూ పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు.
ప్రధానంగా వ్యాపార పంటలపైన దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో 26 రకాల పంటలను పండిరచగలిగే భూములున్నాయని సీఎం వివరించారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉందన్నారు. డిజిటల్ హైల్త్ ప్రొఫైల్ తయారు చేస్తున్నట్లు జెర్మీజూర్గన్స్‌కు ముఖ్యమంత్రి తెలియజేశారు. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని తనను కలిసిన బెల్జియం అంబాసిడర్ డెడిర్ వాండర్ హసక్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సెమీ కండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి మరికొందరు పారిశ్రామికవేత్తలు ముందుకురాగా కావాల్సిన భూమితో పాటు ఇతర సదుపాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డిజిపిని కలిసిన బిఆర్ఎస్ మహిళా నేతలు

**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):**
బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా నేతలు కొందరు డిజిపి రవి గుప్తాను కలిశారు. ఇల్లందు మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లపై జరిగిన దాడి, కిడ్నాప్ ల సంఘటనల విషయంలో దోషులపై వెంటనే చర్యలు తీసుకోవాలని నేతలు డిజిపి రవి గుప్తాను కోరారు. ఈ మేరకు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఇల్లందు మాజీ ఎంఎల్ఎ బానోత్ హరిప్రియ నాయక్ తదితరులు మంగళవారం డిజిపిని హైదరాబాద్ లో కలిశారు.
డిజిపి రవి గుప్తాను కలిసి పూర్తి ఆధారాలతో బిఆర్ఎస్ మహిళలు ఫిర్యాదు చేశారు. అవిశ్వాస తీర్మానం సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లపై కాంగ్రెస్ నేతలు దాడులు చేశారని, కిడ్నాప్‌లు కూడా చేశారని ఆరోపించారు. ఆ ఘటనల విషయంలో నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరుగుతున్న మహిళలపై దాడుల విషయంలోనూ చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులపై అధికార పార్టీ నాయకులు చేస్తున్న దాడులపై సమగ్ర విచారణ చేయాలని



డిజిపికి ఇచ్చిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. చర్యల కోసం ఆయా జిల్లాల ఎస్‌పిలకు తగిన ఆదేశాలివ్వాలని డిజిపిని నేతలు కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జల్లా ఇల్లందు మున్సిపల్ ఆఫీస్ వద్ద ఫిబ్రవరి 5న తీవ్రమైన ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ చైర్మన్ దుమ్మాలపాటి వెంకటేశ్వరారావుపై అవిశ్వాస తీర్మానం పెట్టడం కోసం పాలకవర్గం ప్రత్యేకంగా సమావేశం కాగా దానిపై అనుకూలంగా ఓటు వేయడానికి 17 మంది కౌన్సిలర్లు అక్కడికి చేరుకున్నారు. మరో ఇద్దరు కౌన్సిలర్లు మద్దతు తెలిపితే అవిశ్వాసం వీగిపోనుంది.ఈ క్రమంలో కౌన్సిలర్లను ఎంఎల్ఎ కిడ్నాప్ చేయించారని ఆరోపణలు వచ్చాయి. మున్సిపల్ ఛైర్మన్‌పై బిఆర్ఎస్ పెట్టిన అవిశ్వాస తీర్మానం జరగకుండా ఎంఎల్ఎ కనకయ్య దగ్గరుండి అడ్డుకున్నారని చెబుతున్నారు. కౌన్సిలర్ నాగేశ్వర రావును కాంగ్రెస్ ఎంఎల్ఎ కోరం కనకయ్య బలవంతంగా తీసుకెళ్లగా, సిపిఐ కౌన్సిలర్‌ను ఆ పార్టీ నాయకులు తమ వెంట తీసుకెళ్లారు. మున్సిపల్ కార్యాలయానికి బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఈ క్రమంలో అడ్డువచ్చిన మాజీ ఎంఎల్ఎ హరి ప్రియ నాయక్‌ను పక్కకు నెట్టి స్థానిక రౌడీల సాయంతో కొక్కు నాగేశ్వరావు కిడ్నాప్ చేయించినట్లుగా విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు.

## రాజధాని రైతులకు హైకోర్టులో ఊరట

### ప్లాట్ల రద్దు నోటీసులను కొట్టివేస్తూ తీర్పు

**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):**
రాజధాని అమరావతి రైతులకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. రైతులకు ఇచ్చిన ప్లాట్లను రద్దు చేస్తూ ఇచ్చిన నోటీసులను ఏపీ హైకోర్టు నేడు కొట్టివేసింది.
రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు గతంలో సీఆర్డీయే ప్లాట్లు ఇచ్చింది. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ ప్లాట్లను రద్దు చేశారు. ప్లాట్లను రద్దు చేస్తున్నట్టు సీఆర్డీఏ, రెవెన్యూ అధికారులు 862 మంది రైతులకు నోటీసులు ఇచ్చారు. దాంతో రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ప్లాట్ల రద్దు అన్యాయం అంటూ ప్రభుత్వ నోటీసులను సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. ప్లాట్లు రద్దు చేయడం అంటే సీఆర్డీయే చట్టాన్ని ఉల్లంఘించడమేనని పిటిషనర్ల తరఫు న్యాయవాది హైకోర్టు ధర్మాసనానికి విన్నవించారు. ప్లాట్ల రద్దు నిర్ణయం రాజధాని మాస్టర్ ప్లాన్ కు వ్యతిరేకం అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు, ఇంద్రనీల్ వాదనలు వినిపించారు. ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ... చట్టంలో మార్పులు చేశామని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం రాజధాని రైతులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్ ఇచ్చిన ప్లాట్ల రద్దు నోటీసులు చెల్లవని స్పష్టం చేసింది.

# మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం

### ఎన్నికలపై వైసీపీ నేతలకు జగన్ దిశానిర్దేశం..



**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):**
ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి క్యాడర్ కు సీఎం జగన్ కీలక సూచనలు చేశారు. మంగళగిరిలోని సీకె కన్వెన్షన్ హాల్‌లో పార్టీ క్యాడర్‌కు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఎం జగన్ వైసీపీ నేతలకు ఎన్నికల ప్రచారంపై రూట్ మ్యాప్ ఇచ్చారు. రానున్న 45 రోజులు అత్యంత కీలకం అని సీఎం జగన్ అన్నారు.తమ తమ బూత్ కమిటీల పరిధిలో ఉన్న ఓటర్లను ఎన్నికల లోపు ఐదుసార్లు కలవాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వ పథకాలను, పనులను ప్రజలకు వివరించాలని.. బూత్ స్థాయిలో పార్టీని వీలైనంత తొందరగా యాక్టివేట్ చెయ్యాలని తెలిపారు. సోషల్ మీడియాలో పార్టీ క్యాడర్ క్రియాశీలకంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు నేను పని చేశాను, ఇక నుంచి పూర్తిగా మీరే పని చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.
అధేవిదంగా.. వైసీపీ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తైంది.. ఒకటి రెండు చోట్ల చిన్న చిన్న మార్పులు తప్ప.. మిగిలిన అభ్యర్థులు అంతా సిద్దంగా ఉననట్లు జగన్ చెప్పారు. అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రస్తుతం ఎవరైతే ఇంఛార్జిలుగా ఉన్నారో వారే అభ్యర్థులుగా ఉంటారని జగన్ చెప్పారు.

### ఓటమి భయంతోనే సంజయ్

## రాజకీయ డ్రామాలు

### మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ



**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):**
హుస్నాబాద్, రాజకీయ డ్రామాలకు తెరలేపి బండి సంజయ్ ప్రజాహిత యాత్రను కొనసాగిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.
తన తల్లి గురించి మాట్లాడడం ఏం రాజకీయమని మంగళవారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. తల్లిపై మాటలు సంజయ్ రాజకీయ సమాధికి కారణమవుతుందన్నారు. నియోజకవర్గంలో ఏమీ చేయకపోవడంతో ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని, ఓడిపోతామనే భయంతో ఇలాంటి ప్రస్తావన తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. శ్రీరాముడి పేరు మీద ఓట్లు అడగడం కాదు నిజంగా నియోజకవర్గ ప్రజలకు ఏమి చేశారో చెప్పాలని తాను అడిగానన్నారు. బండి మాట్లాడిన మాటలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అమరావతే ఏపీ రాజధాని అని తీర్మానం చేశాం

**బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో**
**రాజ్ నాథ్ వ్యాఖ్యలు**
**విజయవాడలో బీజేపీ కోర్ కమిటీ**
**సమావేశం**
**హాజరైన కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్**




**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):**
విజయవాడలో నిర్వహించిన బీజేపీ కోర్ కమిటీ సమావేశానికి కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ విచ్చేశారు. ఈ సమావేశంలో ఏపీ రాజధానిపై చర్చ జరిగింది. రాజధాని అంశంపై ఓ నాయకుడు అడిగిన ప్రశ్నకు రాజ్ నాథ్ స్పందించారు. ఏపీ రాజధాని అమరావతేనని మనం తీర్మానం చేశాం అని స్పష్టం చేశారు. అంతేకాదు, ఏపీలో పొత్తులు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. బీజేపీ మూడోసారి కూడా దేశంలో అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు.ఏలూరులో సాయంత్రం ఏపీ బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో రాజ్ నాథ్ ప్రసంగిస్తూ... విపక్షాల విమర్శలు అర్థరహితమని కొట్టిపారేశారు. మూడో సారే కాదు, ఆ తర్వాత కూడా నరేంద్ర మోదీనే ప్రధాని అని ధీమా వ్యక్తం చేశారు. భారత్ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేయడానికి మోదీ సర్కారు కృషి చేస్తుందని చెప్పారు. ఇప్పటివరకు తమ ట్రాక్ రికార్డు అద్భుతంగా ఉందని రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ పదేళ్లలో దేశంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని అన్నారు. 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడడం బీజేపీ సర్కారు వల్లేన జరిగిందని వివరించారు. బీజేపీ ఏం చెబుతుందో అదే చేస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారు... జమ్మూ కశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు చేస్తామని చెప్పాం... జమ్మూ కశ్మీర్ ను ఈ దేశంలో భాగం చేస్తాం అని చెప్పాం... ట్రిపుల్ తలాక్ ను రద్దు చేస్తామని చెప్పాం... చేసి చూపించాం అని రాజ్ నాథ్ వివరించారు. ఈ క్రమంలో రాజ్ నాథ్ సింగ్ అయోధ్య రామ మందిరం గురించి ప్రస్తావించగానే... జై శ్రీరామ్ నినాదాలతో సభ నిమిషం పాటు మార్మోగిపోయింది. దాంతో రాజ్ నాథ్ చిరునవ్వుతో ఆ నినాదాలను ఆస్వాదించారు.
అనంతరం ఆయన ప్రసంగం కొనసాగిస్తూ... కొన్ని ప్రభుత్వాలు అధికారం కోసం రాజకీయాలు చేస్తాయని, మోదీ ప్రభుత్వం మాత్రం ప్రజల కోసం రాజకీయాలు చేస్తుందని వివరించారు. అయోధ్యలో రామ మందిరం నిర్మించి భారతీయుల కలను సాకారం చేశామని అన్నారు. దేశ ప్రజలు మోదీ వెన్నంటే ఉన్నారని స్పష్టం చేశారు. ఆర్థికంగా బలహీన దేశం అనే ముద్ర నుంచి భారత్ ను బయటికి తీసుకువచ్చి ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ను నిలిపిన ఘనత మోదీకే సొంతమని అన్నారు. మోదీ పాలనలో భారత్ 2027లో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు.

## చంద్రబాబు సీఎం కావాలని యార్లగడ్డ యాగం



గుడివాడ **ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):**
ఏపీలో ఎన్నికల హడావుడి నెలకొంది. ఎన్నికల్లో విజయం సాధించాలని వైసీపీ, టీడీపీ పట్టుదలతో ఉన్నాయి. మరోవైపు చంద్రబాబు సీఎం కావాలని, గన్నవరం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే సంకల్పంతో గన్నవరం టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు రాజ్యలక్ష్మి, అష్టద్రవ్య మహాగణపతి, సుదర్శన లక్ష్మీ నారసింహ యాగాన్ని చేపట్టారు. నిన్న ప్రారంభమైన ఈ యాగం రేపటి వరకు కొనసాగనుంది. టీడీపీ తొలి జాబితాలోనే యార్లగడ్డకు టికెట్ లభించిన సంగతి తెలిసిందే. గన్నవరం స్థానం నుంచి తమ అభ్యర్థిని వైసీపీ ఇంకా ప్రకటించలేదు. స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై పార్టీ ఫిరాయింపుల చట్టం కింద స్పీకర్ తమ్మినేని సీతారాం అనర్హత వేటు వేశారు.

## లోక్‌సభ ఎన్నికల్లో ఓటేయాలంటే ఆధార్ అవసరమా?.. ఈసీ క్లారిటీ




**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):**
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఆధార్‌కార్డు ఉండాల్సిందేనంటూ జరుగుతున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) వివరణ ఇచ్చింది. అలాంటిదేమీ లేదని, ఆధార్ లేకున్నా ఓటుహక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఓటరు కార్డు కానీ, లేదంటే, చెల్లుబాటు అయ్యే మరేదన్నా గుర్తింపు కార్డు చూపించి ఓటు వేయవచ్చని స్పష్టం చేసింది.పశ్చిమ బెంగాల్‌లో వేలాది ఆధార్‌కార్డులను పనికిరాకుండా చేస్తున్నారంటూ అధికార తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు నిన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఈసీ ప్రకటన చేసింది. ఆధార్ కార్డు లేనివారిని ఓటు వేయకుండా అడ్డుకోబోమని టీఎంసీ బృందానికి ఈసీ తెలిపింది.

# మార్చి 1న 'చలో మేడిగడ్డ'



**ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే ప్రయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కెటిఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మాజీ మంత్రులతో కలసి తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విరీడియాతో మాట్లాడుతూ%"%కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు ఇలాంటి దుస్థితి వొచ్చిందని కొన్ని రుజువులు చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వల్లే పాతాళ గంగ పైకి వొచ్చిందని.. భూగర్భ జలమట్టం పెరిగిందని అన్నారు. తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరోమార్గం లేదని అన్నారు. ఇందుకోసం ఎంతడబ్బయినా ఖర్చుచేసి నీరు వాడుకోవాల్సిందేనని అన్నారు. ప్రజల అవసరాల ముందు డబ్బు ఖర్చు లెక్క కాదన్నారు. అయితే ఈ వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణకు నీరు కావాలంటే ఎత్తి పోయాల్సిందేనని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక పరిస్థితి అలా ఉందని, మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఇంజినీర్స్ చెప్పారు కాబట్టే ఎత్తిపోతలకు డిజైన్ చేశామని కేటీఆర్ వివరించారు. ఖర్చులు, లాభాల లెక్కలు వేస్తే హాస్పిటల్స్, ఐఐటిలు కట్టొద్దని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. నీళ్లు రాకుండానే తెలంగాణ భూముల ధరలు పెరిగాయా..అంటూ కెటిఆర్ ప్రశ్నించారు. అసలు పనిని తాము చేశామని.. మిగిలిపోయిన కొసరు పని చేయకుండా తమను బద్నాం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. మార్చ్ 1న 'చలో మేడిగడ్డ'కు ఉదయం 8 గంటలకు 200 మందితో మేడిగడ్డకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా ముఖ్య నేతలందరితో కలిసి దశల వారీగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తామని చెప్పారు. 'ఛలో మేడిగడ్డ' కార్యక్రమానికి కాంగ్రెస్ వాళ్లు వొస్తానంటే వాళ్లను కూడా తీసుకెళ్తామన్నారు. అన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ తెలిపారు. దురదృష్టవశాత్తు రెండు పిల్లర్లకు పగుళు వొచ్చాయని..గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు కేటీఆర్. బెంగాల్‌లో ఫరక్కా బ్యారేజ్ కూలిందని గుర్తు చేశారు. తెలంగాణలో కడెం ప్రాజెక్టు, సింగూరు, మూసి గేట్లు కొట్టుకుపోయాయని, గుండ్లవాగు ప్రాజెక్ట్ సైతం కొట్టుకు పోయిందని కేటీఆర్ పేర్కొన్నారు.
గుజరాత్‌లో మచ్చు ప్రాజెక్ట్ కూలిపోతే 2వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో మూడు పియర్స్ కుంగితే సరి చేయొచ్చని కేటీఆర్ చెప్పారు. మేడిగడ్డలో కాఫర్ డ్యామ్ కట్టి రీపేర్ చేయొచ్చన్నారు. మేడిగడ్డపై విచారణ చేయాలని.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తమ విరీద ఉన్న కోపాన్ని రైతులపై చూపొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. చిన్న ప్రమాదాన్ని భూతద్దంలో చూపి పొలిటికల్ మైలేజి పొందే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవుచెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ పేరుతో ఇచ్చిన బిల్డప్ చాలు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ చురకలంటించారు. ముందు చేయాల్సిన పని చేయండని ప్రభుత్వ పెద్దలకు హితవుచెప్పారు. కాగ్ రిపోర్ట్ భగవద్గీత కురాన్, బైబిల్ కాదని గత కాంగ్రెస్ పాలకులే చెప్పారని పేర్కొన్నారు. 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమానికి అవసరమైతే అనుమతి తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ భవన్ నుంచి బస్సుల్లో కాళేశ్వరం వెళ్లి.. దశలవారీగా అన్ని చోట్లకు వెళ్తామని చెప్పారు.

ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ ప్రజలతో పాటు ఆరోపణలు చేస్తున్న అధికార కాంగ్రెస్ నేతలకు చూపిస్తామని స్పష్టం చేశారు. దశల వారీగా ప్రాజెక్టును సందర్శించి..ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు. అధికార కాంగ్రెస్ మేడిగడ్డపై చేస్తున్న కుట్రను బహిర్గతం చేస్తామని కేటీఆర్ అన్నారు. పాడైన బ్యారేజీలు మరమ్మతుకు ఇంజినీరింగ్ పరిష్కారాలు ఉన్నాయని, ఓ కాఫర్ డ్యామ్ నిర్మాణం చేసి ఆ 3 పిల్లర్లకు వెంటనే మరమ్మతులు నిర్వహించవచ్చునని, మరమ్మతులు ఒకవైపు నిర్వహిస్తూనే..అందుకు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని శాసనసభలోనే తాము చెప్పామన్నారు. రాజకీయ వైరుధ్యాలు ఎన్ని ఉన్నా రైతు ప్రయోజనాలే అందరికీ ముఖ్యంగా ఉండాలని, కాఫర్ డ్యామ్ నిర్మాణం చేసి వెంటనే మేడిగడ్డకు మరమ్మతులు నిర్వహించాలని కెటిఆర్ ప్రభుత్వాన్ని కోరారు. రానున్న వర్షాకాలంలో వొచ్చే వరదతో 3 బ్యారేజీలను కొట్టుకుపోయే విధంగా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా నేతలు డ్రామాలు ఆపి పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు.

# ఉప్పల్ స్టేడియంలో సెలబ్రిటీ క్రికెట్ మ్యాచ్‌లు..

## 10వేల మందికి ఫ్రీ ఎంట్రీ



హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా సినీ తారల క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే నెల మార్చి 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు రోజుకు రెండు చొప్పున మొత్తం ఆరు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి.అన్ని ఇండస్ట్రీల సెలబ్రిటీ టీమ్ లు ఈ మ్యాచ్ ల్లో పాల్గొననున్నాయి.ఈక్రమంలో కాలేజ్ స్టూడెంట్స్ కు హెచ్ సీఏ బంపర్ ఆఫర్ ప్రకటించింది. మూడు రోజులపాటు కొనసాగే ఈ మ్యాచ్ లకు కాలేజ్ విద్యార్థులకు ఫ్రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ప్రతి మ్యాచ్‌కు 10 వేల మంది ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులను స్టేడియంలోకి ఉచితంగా అనుమతిస్తామని తెలిపింది. ఇందుకోసం ముందుగా ఆసక్తి గల విద్యాసంస్థలు.. తమ విద్యార్థుల పేర్లను హెచ్ సిఏకు మెయిల్ చేసి అనుమతి పొందాల్సి ఉంటుంది.

# భారత క్రికెటర్ కంటే వైసీపీ నాయకుడే ముఖ్యమా?

**హనుమ విహారి కేంద్ర బిందువుగా**

**ఆంధ్రా రంజీ క్రికెట్లో వివాదం**

**అనూహ్యరీతిలో కెప్టెన్సీ కోల్పోయిన హనుమ విహారి**

**హనుమ విహారికి సంఘీభావం ప్రకటించిన పవన్ కల్యాణ్**





ఫిబ్రవరి 27 (జర్నలిస్ట్ వార్త): అవాంఛనీయ పరిస్థితుల్లో ఆంధ్రా రంజీ టీమ్ కెప్టెన్సీ కోల్పోయిన టీమిండియా క్రికెటర్ హనుమ విహారికి జనసేనాని పవన్ కల్యాణ్ సంఘీభావం ప్రకటించారు. ఒక వైసీపీ కార్పొరేటర్ కారణంగానే హనుమ విహారి తన కెప్టెన్సీకి రాజీనామా ప్రకటించాల్సి వచ్చిందని పవన్ స్పష్టం చేశారు. భారత క్రికెటర్, ఆంధ్రా రంజీ టీమ్ కెప్టెన్ కంటే... ఎటువంటి క్రికెట్ బ్యాక్ గ్రౌండ్ లేని స్థానిక వైసీపీ నాయకుడే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కు చాలా విలువైన వ్యక్తిగా మారడం ఎంత అవమానం! అని పేర్కొన్నారు. భారత క్రికెట్ జట్టుకు 16 టెస్టుల్లో ప్రాతినిధ్యం వహించి 1 సెంచరీ, 5 అర్ధసెంచరీలు సాధించిన విహారి... ఆస్ట్రేలియాతో సిడ్నీ టెస్టులో కనబరిచిన పోరాట పటిమ మరువలేనిది అని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రా రంజీ జట్టు కెప్టెన్ గా గత ఏడేళ్లలో ఆంధ్ర జట్టు ఐదుసార్లు నాకౌట్ దశకు అర్హత సాధించడంలో హనుమ విహారి పాత్ర ఎంతో ప్రముఖమైనదని వివరించారు.

ఓసారి విరిగిన చేతితో ఆడాడు... మరోసారి మోకాలి గాయంతో ఆడాడు... భారత జట్టు కోసం, మరీ ముఖ్యంగా ఆంధ్రా రంజీ టీమ్ కోసం తన క్రీడాశక్తినంతటినీ ధారపోశాడు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "జగన్ మోహన్ రెడ్డి గారూ... మన ఆంధ్రా రంజీ టీమ్ కెప్టెన్ ను రాష్ట్ర క్రికెట్ సంఘం దారుణంగా అవమానించినప్పుడు ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉపయోగం ఏంటి?" అంటూ సీఎం జగన్ ను ప్రశ్నించారు. "ప్రియమైన హనుమ విహారి గారూ... మీరు దేశానికి, రాష్ట్రానికి చాంపియన్ ప్లేయర్. మీ విశిష్ట సేవలతో ఆంధ్రాలోని చిన్న పిల్లల్లో స్ఫూర్తిని నింపి, క్రీడాకారులను ఉత్తేజపరిచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తెలుగువారిగా, క్రికెట్ ను అమితంగా ఇష్టపడే వ్యక్తులుగా... మీకు జరిగిన అన్యాయానికి, మన రాష్ట్ర క్రికెట్ సంఘం మీ పట్ల వివక్ష చూపిన తీరుకు మేం చింతిస్తున్నాం. మీకు భవిష్యత్ లో మంచి జరగాలని కోరుకుంటున్నాను.

అలాగే... ఆటగాళ్లను గౌరవించడం తెలిసిన రాష్ట్ర క్రికెట్ సంఘంతో మీరు వచ్చే ఏడాది మళ్లీ ఆంధ్రా తరఫున ఆడతారని నేను విశ్వసిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఆ మూవీతో అలా కూడా నటించగలనని నిరూపించా: నయనతార

భారతీయ చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న నటి నయనతార. కేరళలోని మారుమూల గ్రామంలో పుట్టి పెరిగిన డయానా కురియన్ అనే అమ్మాయి నయనతారగా మారి కథానాయకిగా విశ్వరూపం ఎత్తారు.

తమిళంలో అయ్యా, చంద్రముఖి వంటి గ్రామీణ నేపథ్యంలో సాగే కథా చిత్రాల్లో నటించి విజయాలను సొంతం చేసుకున్న నయన్.. తమిళం, తెలుగు, మలయాళం, హిందీ చిత్రాల్లో నటిస్తూ లేడీ సూపర్‌స్టార్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల హిందీలో బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ సరసన ఆమె నటించిన జవాన్ చిత్రం ఇండియన్ స్టార్‌ను చేసింది.ప్రస్తుతం తమిళంలో చేతినిండా చిత్రాలతో బిజీగా ఉన్న నయనతార ఏ చిత్ర ప్రచార కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదు. అంతే కాదు ఎలాంటి ఇంటర్వ్యూలు ఇవ్వడం లేదు. అలాంటిది ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తను నటించిన బిల్లా చిత్రం గురించి ఘనంగా చెప్పడం విశేషం. గతంలో రజనీకాంత్ హీరోగా నటించిన బిల్లా చిత్రాన్ని అజిత్ హీరోగా రీమేక్ చేశారు. విష్ణువర్ధన్ దర్శకత్వం వహించిన ఇందులో నయనతార హీరోయిన్‌గా నటించారు.నమిత ప్రత్యేక పాత్రను పోషించిన ఈ చిత్రం 2007లో విడుదలై సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో అజిత్ నటన, నయనతార గ్లామర్ ప్రేక్షకులకు తెగ నచ్చేశాయి. బిల్లా తన కెరీర్‌ను టర్నింగ్ తిప్పిన చిత్రం అని నయనతార ఇటీవల ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. తనకు బాగా నచ్చిన చిత్రమని అన్నారు. తను అంతకు ముందు వరకూ గ్రామీణ కథా పాత్రల్లో నటించగా.. నగర నేపథ్యంలో మొట్టమొదటిగా స్టైలిష్ పాత్రను బిల్లా చిత్రంలో పోషించానని తెలిపింది. ముఖ్యంగా బిల్లా చిత్రంలో నటించడానికి అంగీకరించడానికి కారణం గ్లామరస్‌గా కూడా నటించగలనని నిరూపించడానికే అని నయనతార పేర్కొన్నారు. ఆ చిత్రంలో ఈ భామ స్విమ్మింగ్ దుస్తుల్లో కుర్రకారు గుండెల్లో గిలిగింతలు పెట్టించింది.

# డ్రగ్ కేస్ లో చిక్కుకున్న స్టార్ డైరెక్టర్ క్రిష్..!!



గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసు ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు కూడా చేర్చడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ అలీ స్టేట్‌మెంట్‌లో క్రిష్ పేరు ప్రస్తావించినట్లు తాజాగా పోలీసులు పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులో తన పేరు బయటకు రావడంతో క్రిష్ పరారీలో ఉన్నట్లు వార్తలు మొదలయ్యాయి. ఈ క్రమంలో క్రిష్ జాగర్లమూడి స్పందించాడు.తాను రాడిసన్ హోటల్‌కు వెళ్లింది నిజమేనని క్రిష్ జాగర్లమూడి స్పష్టం చేశాడు. కేవలం తన ఫ్రెండ్‌ను కలవడం కోసమే రాడిసన్ హోటల్‌కు వెళ్లానని.. సాయంత్రం ఒక అరగంట సేపు మాత్రమే అక్కడ ఉన్నానని తెలిపాడు. సాయంత్రం 6.45 గంటలకు హోటల్ నుంచి బయటకు వచ్చేశానని వివరించాడు. ఈ క్రమంలోనే వివేకానందతో కాసేపు మాట్లాడనని అన్నాడు. ఇదే విషయాన్ని పోలీసులకు కూడా తెలియజేశానని చెప్పాడు. దీనిపై పోలీసులు స్టేట్‌మెంట్ అడిగారని.. వారికి అన్ని వివరాలు వెల్లడించానని స్పష్టం చేశాడు.కాగా, రాడిసన్ హోటల్‌లో బయటపడ్డ డ్రగ్స్ కేసులో ఇప్పటికే 9 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరికి కొకైన్ విక్రయించిన అబ్బాస్ అలీపై కూడా కేసు నమోదు చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి వెల్లడించిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో కొకైన్‌తో డ్రగ్ పార్టీ జరుగుతున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు హోటల్‌పై దాడిచేశారు. అప్పటికే ముఠా పరారు కావడంతో పార్టీ నిర్వాహకుడైన మంజీర గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ గజ్జల వివేకానంద ఇంటికి వెళ్లి సోదాలు చేశారు.అక్కడాయనకు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ వాడినట్టు తేలడంతో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ, నిర్భయ్, కేదార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఆరుగురి కోసం వేట ప్రారంభించారు. నిందితుల నుంచి కొకైన్ వాడిన కవర్లు, డ్రగ్స్‌కు ఉపయోగించిన పేపర్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివేకానంద బీజేపీ నేత కొడుకు కాగా, కేదార్ అలియాస్ కేదార్‌నాథ్ పలు కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నాడు. సినిమా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నట్టు సమాచారం. వీరిద్దరి సెల్‌ఫోన్లను విశ్లేషిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వారు ముందుగానే ఫోన్లలోని డేటా డిలీట్ చేశారని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో ఆ సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కేసులో మొత్తం పది మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే పలువుర్ని అరెస్ట్ చేసిన పోలీసులు.. మిగతా వారి కోసం గాలిస్తున్నారు

# శాటిలైట్ పార్టనర్ ని లాక్ చేసిన 'గామి'



విద్యాధర్ కగిత దర్శకత్వంలో టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్సేన్ తన తదుపరి సినిమాని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ సినిమాకి 'గామి' అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు.లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, ఈ సినిమా శాటిలైట్ రైట్స్ ని జీ తెలుగు ఛానల్ సొంతం చేసుకున్నట్లు సమాచారం.ఈ చిత్రం మహా శివరాత్రి శుభ సందర్భం సందర్భంగా మార్చి 8, 2024న విడుదల కానుంది. ఈ సినిమాలో విశ్వక్సేన్ సరసన చాందిని చౌదరి జోడిగా నటిస్తుంది. విశ్వక్సేన్ ఈ సినిమాలో అఘోరాగా కనిపించనున్నాడు.

# నానితో ప్రయోగం చేస్తున్న సుజీత్.!



రీసెంట్ టైమ్స్‌లో యాక్షన్ మూవీస్‌కే ఫస్ట్ ప్రియారిటీ ఇస్తున్నారు ఆడియన్స్. అందుకే మేకర్స్ కూడా ఆ జానర్ మీదే ఎక్కువగా కాన్సన్‌ట్రేట్ చేస్తున్నారు. ముఖ్యంగా హాలీవుడ్ రేంజ్ యాక్షన్‌ను మన ల్లో చూపించేందుకు కష్టపడుతున్నారు. ఈ విషయంలో అందరికంటే ముందున్నారు ఓ యంగ్ డైరెక్టర్. ఒక్క ఎక్స్‌పీరియన్స్‌తోనే పాన్ ఇండియా సూపర్ స్టార్‌ను డైరెక్ట్ చేసే ఛాన్స్ కొట్టేసిన దర్శకుడు సుజిత్.రీసెంట్ టైమ్స్‌లో యాక్షన్ మూవీస్‌కే ఫస్ట్ ప్రియారిటీ ఇస్తున్నారు ఆడియన్స్. అందుకే మేకర్స్ కూడా ఆ జానర్ మీదే ఎక్కువగా కాన్సన్‌ట్రేట్ చేస్తున్నారు. ముఖ్యంగా హాలీవుడ్ రేంజ్ యాక్షన్‌ను మన ల్లో చూపించేందుకు కష్టపడుతున్నారు.ఈ విషయంలో అందరికంటే ముందున్నారు ఓ యంగ్ డైరెక్టర్. ఒక్క ఎక్స్‌పీరియన్స్‌తోనే పాన్ ఇండియా సూపర్ స్టార్‌ను డైరెక్ట్ చేసే ఛాన్స్ కొట్టేసిన దర్శకుడు సుజిత్.రన్ రాజా రన్ తో దర్శకుడిగా పరిచయం అయిన సుజిత్, రెండో ను ప్రభాస్ హీరోగా రూపొందించే ఛాన్స్ కొట్టేశారు అది కూడా పాన్ ఇండియా రేంజ్‌లో.బాహుబలి లాంటి ట్రెండ్ సెట్టర్ తరువాత సుజిత్ దర్శకత్వంలో సాహో మూవీ ఉంటుందని ఎనౌన్స్ చేసిన ప్రభాస్ అందరికీ షాక్ ఇచ్చారు. అయితే ప్రభాస్ పెట్టుకున్న నమ్మకాన్ని ఏ మాత్రం వమ్ము కానివ్వలేదు సుజిత్.డార్లింగ్ కటౌట్‌కు తగ్గ యాక్షన్ కంటెంట్‌తో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేశారు. సాహో రిజల్ట్ ఎలా ఉన్నా.. ఆ లో యాక్షన్ బ్లాక్స్ మాత్రం ఆడియన్స్‌కు గూజ్‌బంప్స్ తెప్పించాయి.ముఖ్యంగా చేంజ్ సీన్, క్లైమాక్స్ ఫైట్ ఇండియన్ ఆడియన్స్‌కు గతంలో చూడని ఓ కొత్త విజువల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చాయి. సాహో విజువల్స్‌కు ఫిదా అయిన పవర్ స్టార్ ఇంత బిజీలోనూ సుజిత్‌కు ఛాన్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ కాంబినేషన్‌లో ఓజీ తెరకెక్కుతోంది.ఆ తరువాత చేయబోయే మూవీని కూడా ఎనౌన్స్ చేశారు ఈ యంగ్ డైరెక్టర్. నాని హీరోగా భారీ యాక్షన్ డ్రామాను సిద్ధం చేస్తున్నారు.